జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 13 | ఏప్రిల్, 2025 | పేజీలు 6



# పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి):** పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు

**రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన**

6 లో



# దొరన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం ప్రకాష్ నగర్ లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం

దొరన్న కాలనీలో పెండింగ్ రోడ్డు పనులకు కోటి రూపాయలు మంజూరు

ఖమ్మం నగరంలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం, దొరన్న కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

5 లో



# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలి

**ప్రజల ఆకాంక్షలను దారి మళ్లించి కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్**

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

4 లో



# 'వనజీవి'కి జోహార్లు

## టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పద్మశ్రీ వనజీవి (దర్పల్లి) రామయ్య మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఆయన భౌతికకాయాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు శనివారం సందర్శించారు. లక్షలాది మొక్కలకు జీవం పోసి ప్రాణికోటికి ప్రాణవాయువును అందించిన వనజీవి రామయ్య అనంత వాయువుల్లో కలవటం కలచి వేస్తోందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలు నివాళులు అర్పించారు. ప్రకృతి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ధన్యజీవి వనజీవి అని పేర్కొన్నారు. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని రామయ్య, జానకమ్మ దంపతులు తమ తలపాగాగా ధరించి పర్యావరణ హితం కోసం పాటుపడిన తీరు పద్మశ్రీని సాధించి పెట్టినా.. ఇలాంటి పురస్కారాలు ఎన్ని ఇచ్చినా తక్కువేనని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్యం చేసింది. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కంపూడి కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, యేగినాటి మాధవరావు, షేక్ జానీపాష, యాకేష్, అర్షద్, శరత్, గణేశ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శప్రాయుడు వనజీవి రామయ్య మృతికి ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ తీవ్ర సంతాపం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** కోటి మొక్కలు నాటిన స్ఫూర్తిప్రదాత, యావత్తు దేశం గర్వించే మహోన్నత వృక్షం, భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు వనజీవి రామయ్య మృతి పట్ల ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ టియుడబ్ల్యూ జె(టి జేఎఫ్) అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డిలు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి కి చెందిన దరిపల్లి రామయ్య (80) తన ఇంటి పేరునే వనజీవి రామయ్య గా సమాజానికి పరిచయం లేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్న ఆదర్శ ప్రాయుడని, సకల జీవరాసులకు ప్రాణవాయువుగా దేశం యావత్తు గర్వించేలా కోట్లాది మొక్కలను నాటి పద్మశ్రీ అవార్డుకే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి వనజీవి రామయ్య అని కొనియాడారు. ఆయన ఆశయం భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. వనజీవి రామయ్య మృతి దేశానికి తీరనిలోటని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వనజీవి రామయ్యకు టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ నివాళి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతికి సంతాపం తెలిపిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) బృందం.. జిల్లా కార్యదర్శి చిర్రా రవి, యూనియన్ జాతీయ కమిటీ సభ్యులు సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ఉదయ్ పాలేరు డివిజన్ కార్యదర్శి ఉపేందర్ నాగరాజు కెమెరా మెన్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు



# ముక్కోటి వనవీరుడికి టియుడబ్ల్యుజె (ఐజెయు) నివాళీ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రకృతి ప్రేమికుడు,తన తుది శ్వాస వరకు పుడిమి పచ్చదనం కోసం పరితపించిన పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మం జిల్లా కమిటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ప్రకృతిని గురువుగా భావించి తన యావత్ జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేశారని ప్రతి రోజు విత్తనాలు సేకరించి, వాటిని నాటి, సంరక్షించి, వాటిని పెద్ద చేశారని ఇప్పుడు ఆయన నివాసం ఉండే రెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే దారిలో నీడను ఇచ్చే చెట్లన్ని ఆయన నాటినవేనని జిల్లా కమిటి పేర్కొంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కోట్లాది మొక్కలను నాటి పచ్చదనానిక పునాది వేసిన చెట్ల మనిషి వనజీవి రామయ్య అని,ఆయన పుడమి తల్లికి చేసిన క్రషికి 2017లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందజేసిందని, ఆ సందర్బంగా టియుడబ్ల్యుజె



ఐజెయు ఆధ్వర్యంలో వనజీవి రామయ్యను సత్కరించడమే కాకుండా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆగస్ట్ 15న ఆయన చే జాతీయ పతాకాన్ని ఆవిష్కరింజజేసి ప్రెస్ క్లబ్ లో గౌరవ సభ్యులుగా ప్రకటించడం జరిగిందన్నారు .పచ్చదనం కోసం మాత్రమే కాదు, సామాజిక చైతన్యం కోసం కూడా రామయ్య తో పాటు ఆయన భార్య ,కుటుంబ సభ్యులు నిరంతర కృషి చేశారని ఆయన ద్విచక్రవాహనంపై "వృక్షో రక్షతి రక్షిత: " అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారని ,నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా..., వారి ఆచరణ పచ్చని చెట్టులా., భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరుకుంటూ.. వనజీవి రామయ్య కి బాధాతప్త హృదయంతో అశృనివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..సంతాపం ప్రకటించిన వారిలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,నగర అధ్యక్ష కార్యదర్శులు మైసపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా ఎలక్టానిక్ మీడియా కార్యదర్శి కనకం సైదులు తదితరులు ఉన్నారు.

# వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రకృతి ప్రేమికుడు,తన తుది శ్వాస వరకు పుడిమి పచ్చదనం కోసం పరితపించిన పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . ప్రకృతిని గురువుగా భావించి తన యావత్ జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేశారని ప్రతి రోజు విత్తనాలు సేకరించి, వాటిని నాటి, సంరక్షించి, వాటిని పెద్ద చేశారని ఇప్పుడు ఆయన నివాసం ఉండే రెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే దారిలో నీడను ఇచ్చే చెట్లన్ని ఆయన నాటినవేనని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కోట్లాది



మొక్కలను నాటి పచ్చదనానిక పునాది వేసిన చెట్ల మనిషి వనజీవి రామయ్య అని, ఆయన పుడమి తల్లికి చేసిన కృషికి 2017లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందజేసిందని తెలిపారు. పచ్చదనం కోసం మాత్రమే కాదు, సామాజిక చైతన్యం కోసం కూడా రామయ్య తో పాటు ఆయన భార్య , కుటుంబ సభ్యులు నిరంతర కృషి చేశారని ఆయన ద్విచక్రవాహనంపై "వృక్షో రక్షతి రక్షిత: " అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారని ,నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా..., వారి ఆచరణ పచ్చని చెట్టులా భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరారు. వనజీవి రామయ్య కి బాధాతప్త హృదయంతో అశృనివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వనజీవి రామయ్య మృతి : మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరిత యాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావ రణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్త య్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకు న్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహ కారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జలగంనగర్ వాసుల దాహార్తిని తీర్చిన మధుబాబు




**సత్తుపల్లి, ఏప్రియల్12 (ప్రజా జ్యోతి) :** మండే ఎండాకాలం దృష్ట్యా ఎండలు విపరీతంగా పెరగటంతో,మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల జలగం నగర్ వాసులు నీటికి ఇబ్బంది పడుతున్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు సమస్య ఏర్పడటంతో, గ్రామస్తులందరూ కలిసి వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి తనయుడు దాసరి మధుబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆలోచించి వెంటనే గ్రామస్తులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశం తోటి నూతన బోరు ఏర్పాటు చేసి సకాలంలో గ్రామస్తులు తాగునీటి దాహాన్ని తీర్చినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరు ఇబ్బంది పడకూడదు అని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే కచ్చితంగా పరిష్కరించి, పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ మా దాసరి కుటుంబం అండగా ఉంటుందని తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం పట్ల గంగారం గ్రామస్తులు,మధుబాబు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశ్రీ రామయ్య మృతిపట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఇంటిపేరునే వనజీవి గా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని వద్దిరాజు రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ ఆయన సంతాప ప్రకటనలో కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పద్మశ్రీ రామయ్యను భావి తరాలు చిరకాలం గుర్తు పెట్టుకునేలా తెలంగాణ ప్రభుత్వం ఆయన స్మారకాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

## ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర

**కూసుమంచి, ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ బల్ ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం నుంచి ప్రధాన రహదారి గుండా హనుమ నామ కీర్తనలు చేస్తూ విజయ యాత్ర కొనసాగింది. కూసుమంచి పట్టణమంతా కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వర్లు కంచర్ల రమాదేవి, చెన్నా మోహన్ రావు, రేలా ప్రదీప్ రెడ్డి, ఇంటూరి శేఖర్, మహేందర్ నాయక్. బెల్లం మురళి, వడ్డెంపుల నరేష్, వెంకట్ రెడ్డి, రాములు, బుచ్చిరెడ్డి, విజయపాల్ రెడ్డి, హనుమాన్ భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి, ఏప్రిల్12(ప్రజా జ్యోతి) :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ముందుగా హాస్పిటల్ లోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ల వివరాలు,మందులు,ఇన్ పేషెంట్లకు అందించే ఆహారాన్ని రుచి చూసినారు. మందులు కొరత ఏమైనా ఉందా, వచ్చిన పేషెంట్లు పట్ల రిసీవింగ్,వాళ్లకు ఇచ్చే వైద్యంపై పరిశీలించారు. శ్వాస వ్యాధితో బాధపడుతున్న ఒక పేషెంట్ ను ఆమె వైద్య పరీక్షలు నిర్వహించి మందులు వ్రాసినారు. హాస్పిటల్ పరిశుభ్రంగా ఉండాలని, ఆసుపత్రి సిబ్బంది రికార్డ్స్ పరిశీలించారు. హాస్పిటల్స్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు తో కూర్చొని హాస్పిటల్ కి కావలసిన,మెరుగు పరచవలసిన విషయాలను క్షుణ్ణంగా తెలియజెప్పి, పేషెంట్లును మంచిగా చూసుకోవాలని సూచించారు. ఆమె వెంట మొరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్అలీ,ఇనపనూరి కుమారి,గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, చల్లగుండ్ల కృష్ణారావు,కమల్ పాషా,సామేలు,మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.





# నేడు వైరాలో జరుగు టీ యుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి : టీ.యు.సి.ఐ

### సత్తుపల్లి ఏరియా కార్యదర్శి అమర్లపూడి శరత్

**సత్తుపల్లి, ఏప్రియల్ 12 (ప్రజా జ్యోతి) :** నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ మార్కెట్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ ఆపాలని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సీ ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభ నేడు వైరాల నిర్వహించడం జరుగుతుందనీ సత్తుపల్లిఏరియా కార్యదర్శి అమర్లపూడి శరత్ తెలిపారు. స్థానిక నీలం రామచంద్రపురం లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మహాసభకు జిల్లాలో ఎన్నుకోబడ్డ 350 మంది ప్రతినిధులతో జరుగుతుందని,ఈ మహాసభ లను ప్రారంభ ఉపన్యాసులుగా టియుసిఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్య ప్రారంభిస్తారని, ముఖ్య వక్తగా టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ మరియు సిపిఐ ఎంఎల్



మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకేనపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు,కావున ప్రతినిధులు సమయం పాటించి వైరా జరుగు కార్మిక ప్రదర్శనను ప్రతినిధులు మహాసభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు సరైన సమయనికి ఇవ్వాలని రోజురోజుకు నిత్యావసర వస్తు ధరలు పెరుగుతున్న ధరలు కనుగొనంగా వేతనాలు కూడా పెంచాలని మరియు వారి సమస్యలు పరిష్కరించాలని మాట్లాడినారు. వైరా పట్టణంలో జరుగు టియుసిఐ ప్రథమ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు.

# ప్రత్యేక మామిడిపండ్ల విక్రయ మార్కెట్

### జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లాలో మామిడి పంట పండించే రైతుల ప్రయోజనార్థం ఒక ప్రత్యేక మామిడి పండ్ల విక్రయ మార్కెట్ ను ఖమ్మం పట్టణంలో ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పక్కన వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల ఇవ్వడం జరిగినది. కావున మామిడి మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ మార్కెట్లో నేరుగా రైతులు మామిడి పండ్లను తీసుకువచ్చి వినియోగదారులకు అమ్ముకుంటారు. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదు. దీనివలన రైతులకు లాభదాయకంగా ఉంటుది. కొనుగోలుదారులకు క్వాలిటీ మ్యాంగోస్ అందుబాటులో ఉంటాయి. రైతులకు మంచి ధర అందుతుంది. ఈ మార్కెట్ ద్వారా రైతులు పండించిన పంటను వారే స్వయంగా విక్రయ కేంద్రాల ద్వారా వినియోగదారులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను విక్రయించడానికి అవకాశం లభిస్తుంది. మార్కెట్ కి మామిడి తెచ్చే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నిబంధనలు.రైతులు వచ్చి స్వయంగా మామిడి పండ్లను మార్కెట్లో అమ్ముకోవాలి. మామిడి తోట ఉన్న రైతులకు మాత్రమే అవకాశం ఉంటుంది.కార్బైడ్ రహిత మామిడి పండ్లను మాత్రమే అమ్మాలి.రైపెనింగ్ చాంబర్లో ఇథలిన్ గ్యాస్ తో మాగబెట్టిన పండ్లను అమ్ముకోవాలి. రైతులు వారి మామిడి పండ్లను ప్లాస్టిక్ క్రేట్స్ లలో తెచ్చుకొని రైపనింగ్ ఛాంబర్లో పెట్టాలి. కావున జిల్లాలో ఆసక్తి గల మామిడి రైతులు ఉద్యాన అధికారులను సంప్రదించగలరు.





# యస్.బి.ఐ.టి.లో ముగిసిన అప్టిట్యూడ్ సి.ఆర్.టి. శిక్షణా తరగతులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఉద్యోగ సాధనలో కోడింగ్, కమ్యూనికేషన్ తో పాటు అప్టిట్యూడ్ కూడా ముఖ్యమని కళాశాల చైర్మన్ గుం డాల కృష్ణ తెలిపారు. కళాశాలలో 10 రోజుల సి.ఆర్.టి. శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అప్టిట్యూడ్ శిక్షణ ద్వారా విద్యార్థులు సమస్యను చూసే విధానాన్ని మారుస్తుందని తద్వారా పరిష్కారం సులువు అవుతుందని తెలిపారు. కార్పొరేట్ రంగం ప్రాబ్లం సాల్వింగ్కు ప్రాముఖ్యతనిస్తుందని, విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా అన్ని విధాలా సిద్ధంగా ఉంటారని ఆశించారు. కళాశాలలోని తృతీయ సంవత్సరపు విద్యార్థులకు అందించిన అప్టిట్యూడ్ శిక్షణ ద్వారా టి.సి.యస్. ఇన్ ఫోసిస్, హెచ్.సి.యల్ మరియు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థల ఎంపికలకు విద్యార్థులు అర్హులని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. టైమ్ అండ్ వర్క్, స్పీడ్ అండ్ డిస్టెన్స్, రేషియో అండ్ ప్రపోర్షన్స్




వంటి అనేక అంశాల పై శిక్షణను ఇచ్చినట్లు దీని ద్వారా లాజికల్, ఎనలిటికల్, వెర్బల్ మరియు క్వాంటిటేటివ్ ఎనాలసిస్ పై అవగాహనా కలుగుతుందని వారు తెలిపారు. శిక్షణ పొందిన ప్రతి అంశంపై పరీక్షలు నిర్వహించి విద్యార్థుల స్థాయిని అంచనా వేసామని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల లోని లోటులను పరిశీలించి తదనుగుణంగా శిక్షణలను అందించి మెరుగుపరచామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్స్ శివ ప్రవీణ్, నరేష్, దుర్గా ప్రసాద్, రామ్బాబు లతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా।। ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| జె. రవీంద్రబాబు, డా।। యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలి

### ప్రజల ఆకాంక్షలను దారి మళ్లించి కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్

### కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి వస్తేనే అభివృద్ధి పరుగులు తీస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో శనివారం గావ్ చలో అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు. గ్రామంలో ప్రదర్శన చేశారు. దివ్యాంగులు, ప్రజలను కలిసి వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులను శుభ్రం చేశారు. విశ్వకర్మ రుణాలు పొందిన లబ్దిదారులను ఘనంగా సన్మానించారు. దూగాడ మిషన్ యూనిట్ల ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు...గతం లో చేతివృత్తిదారులను విస్మరించారని అన్నారు. 'మోడీ పాలన లో చేతివృత్తిదారులకు పెద్దపీట వేశారని అన్నారు. కేంద్రం ప్రవేశపెటే పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేశారని అన్నారు. బీజెపీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతులు, కార్మికులు, అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి తెలంగాణ లో బీజేపీ కి అధికారం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రం అందించే నిధులు రాష్ట్రం దారి మళ్లించకుండా పంచాయతీలకు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా... ప్రజల ఆకాంక్షను దారి మళ్లించి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. బీజేపీ ని స్థానికంగా బలోపేతం చేయాలని సూచించారు. జమ్ముకాశ్మీర్ ఆర్టికల్ 370 ని తొలి



గించినట్లు తెలిపారు. 2014 కు ముందు ధాన్యం కు ధర ఎలా ఉంది..ఈ రోజు ఎలా ఉంది రైతులు చూస్తున్నారని అన్నారు. మోడీ కి అండగా అందరూ నిలబడాలని సూచించారు. ఫసల్ బీమా పథకం ను కేసీఆర్, రేవంత్రెడ్డి లు అమలు చేయలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కు బీజేపేతర ప్రభుత్వాలకు ఎలాంటి వివక్ష చూపటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు తొగాటి నాగచారి, సయ్యద్ మోహినుద్దీన్, షేక్ షర్ఫుద్దీన్, ఎలిగేటి గిరి, పురాణం దివాకర్, గెల్లా సాయి, కొండా హర్ష, కందరబోయిన గోపి, కె.లక్ష్మినారాయణ, కె.అప్పారావు, వెంకటేష్, వెంకటేశ్వర్లు, బోల్ల రవి, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలి

### మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మే 7వ తేదీ నుండి 31 మే వరకు హైదరాబాద్ నగరంలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక ఐక్యవేదిక ఆధ్వర్యంలో %జూశీష్ఖుఅంఖు , అటఅష% మహిళా సంఘాల ఆధ్వర్యంలో వందలాదిమంది మహిళలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు పంపించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %జష్ట్ర%. శిరోమణి, ఐద్వారాష్ట్ర నాయకులు మాచర్ల భారతి, ఎస్ ఎఫ్ ఐ డబ్ల్యు రాష్ట్ర నాయకులు తాటి నిర్మల గార్లు మాట్లాడుతూ, మహిళలను అంగడి సరుకుగా మార్చి, మార్కెట్ విస్తరణ కోసం నిర్వహించే ఈ అందాల పోటీల వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేవని, మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని, వీటిని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కెసిఆర్ బాటలోనే నడుస్తుందని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పు 6లక్షల 71 వేలకోట్లతో పాటు, 15 నెలల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు లక్ష యాభై వేల కోట్లు కలిపి మొత్తం 8 లక్షల 24 వేల కోట్లు అప్పుతో తల ఒక కంటికి 2 లక్షల 16 వేల కోట్ల రూపాయల భారం మోస్తున్న ప్రజలకి గోరు చుట్టూ మీద రోకలి పోటులా, ప్రజలకు ఎంత మాత్రమూ ఉపయోగం లేని, మరింత భారం పెంచే అందాల పోటీలను నిర్వహించడం అవసరమా అని వారు ప్రశ్నించారు. బహుళ జాతి కంపెనీల మార్కెట్ విస్తరించడం కోసం జరిపే ఈ అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, నాయకులు టి ఝాన్సీ, ప్రతాపనేని శోభ, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, నాయకులు మెరుగు రమణ, బేగం, అజిత, పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గుగులోతు సోమాజి ఆశయ సాధనకు కృషి చేయాలి

### సిపిఐ(ఎం) జిల్లా నాయకులు

### గుడవర్తి నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి :** మండలంలోని మంగాపురంతండా గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి గుగులోతు సోమాజి ఆశయ సాధనకు కృషి చేయాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి సోమాజి తొమ్మిదవ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సోమాజి స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సోమాజి పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజా



సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. మంగాపురం పరిసర ప్రాంతాలలో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఉద్యమించారన్నారు. జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘాన్ని ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా గుగులోతు ధర్మ వెంట మారుమూల గిరిజన తండాలలో సైతం తిరుగుతూ వారిని చైతన్యవంతం చేశారన్నారు. జిల్లాలో గిరిజన సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేస్తూ పేదల బాగుకోసం తపనపడ్డారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను భ్రష్టు పట్టిస్తూ ప్రాచీన మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. బిజెపి మనువాద, మతోన్మాద సిద్ధాంతాలను తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే సోమాజికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య కృష్ణ, దండా సూర్యనారాయణ, మారుతి కొండలరావు, కట్టకోల వెంకటేశ్వర్లు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దొరన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రకాష్ నగర్ లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం**

**దొరన్న కాలనీలో పెండింగ్ రోడ్డు పనులకు కోటి రూపాయలు మంజూరు**

**ఖమ్మం నగరంలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం, దొరన్న కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక దొరన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రిహోతుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో పర్యటించారు. ముందుగా ప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన తదుపరి ఖమ్మం నగర 58వ డివిజన్ దొరన్న కాలనీ లో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దొరన్న కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలోహోమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హోదొరన్న కాలనీలో కావలసిన మేరకు పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని పేదలకుహోదశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దొరన్న కాలనీలో ప్రజలకు అవసర మైన అన్ని పనుల, వసతులను ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేసుకుంటామని అన్నారు. పేదల కోసం ప్రతిపాదించిన ప్రతి పని పూర్తయ్యేందుకు ఎంపీతో కలిసి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,హోగత 16 నెలలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు.హోసి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూహోదొరన్న కాలనీలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మంత్రి రోడ్డు నిర్మాణ పనులు, డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం నలుమూలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం, వెలుగుమట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి చేపట్టారని మేయరు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, 58వ డివిజన్ కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీ ఉల్లా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# స్వగ్రామాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది

**విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి**



**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడు మండలంలోని అన్నారు గూడెం గ్రామాన్ని ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచార్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ వాసులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో సాయిబాబా కళ్యాణ మండపంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించినారు. గ్రామస్తులు వారిని అభినందనలు తెలుపుతూ శాలువలతో సత్కరించినారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ నేను ఈ గ్రామములో పుట్టి పెరిగి పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో చదువుకున్న వాడిని ఈ గ్రామస్తులందరితో కూడా నాకు సోదర సన్నిహిత్యము కలదని తెలిపారు. నేను మా గ్రామాన్ని దర్శించడం నాకు ఎంతో ఆనందంగా ఆహ్లాదభరితంగా ఉందన్నారు. నేను ఈ గడ్డపై పుట్టిన వాడిని నా శక్తి మేరకు గ్రామానికి ఇతోధికంగా సహాయ పడతానని నాజన్మభూమి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ వాసులు ఆపద వెంకట రామారావు దొడ్డ శ్రీనివాస్ రావు తుమ్మలపల్లి రమేష్ దుగ్గినేని సత్యనారాయణ పులి వెంకటేశ్వర్లు పొన్నం కృష్ణ దొడ్డాచిన్న శ్రీనివాసరావు ఆపతి క్రిష్ణయ్య దూదిపాల రాణా ప్రతాప్ ఆపతి పెద్ద రామారావు పాపినేని మధు గాదేకృష్ణారావు కొమ్మినేని శరభంద గుమ్మా నరేష్ పులి వెంకట నరసయ్య గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తల్లాడ ఎలక్ట్రిసిటీ ఏ డి ఈ సతీష్ ఏఈ ప్రసాద్ కుర్నవల్లి ఏఈ దారా కృష్ణారావుతల్లాడ ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఫోర్ మెన్ రంగయ్య పాల్గొన్నారు.

## వనజీవికి సంతాపం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** 'వనజీవి'గా ప్రసిద్ధి చెందిన సామాజికవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య మృతి పట్ల పీసీసీ మెంబర్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి, ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రామయ్య గారని కొనియాడారు. సామాన్య వ్యక్తిగా మొక్కలు నాటడం ద్వారా సమాజాన్ని స్ఫూర్తివంతం చేసిన రామయ్య గారి మరణం సమాజానికి తీరని లోటని, వారు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మొక్కలు నాటే ఉద్యమంలో రామయ్య వెన్నంటి నడిచిన సతీమణి జానమ్మ కి, కుటుంబ సభ్యులకు మహమ్మద్ జావీద్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రీజినల్ మేనేజర్ దాసరి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని ఆంధ్రప్రభ దినపత్రికలో మూడు ఉమ్మడి జిల్లాల రీజినల్ మేనేజర్ గా ఎన్నికైన ఖమ్మంజిల్లా తల్లాడ సీనియర్ రిపోర్టర్ దాసరి శ్రీనివాస్ రావుకు తల్లాడ మీడియా ప్రతినిధులు శనివారం ఘన సన్మానం చేశారు. గత 20 ఏళ్లుగా ఒకే పత్రికలో నమ్మకంగా ఉంటూ సుదీర్ఘంగా సేవలందించినందుకు గాను ఆ పత్రిక యాజమాన్యం రీజినల్ మేనేజర్ గా నియమించింది. ఈ సందర్భంగా తల్లాడకు చెందిన దాసరి శ్రీనివాస్ ఎంపిక కావడం పట్ల తల్లాడ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మీడియా రంగంలో ఆయన చేసిన సేవలను పలువురు సీనియర్ జర్నలిస్టులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, ఎండి బహుదూర్, ఎండి ముస్తఫా, కే సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు, ఇటికల చలపతి గౌడ్, ఇసనపల్లి శ్రీనివాస్, మోదుగు జయరాజు, పొన్నం శ్రీనివాస్, షేక్ మెహరాజ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొల్లమందల నాగబాబు, బోనాసి శ్రీనివాసరావు, అద్దంకి సురేష్ మేడి ఇస్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతను మరింత పెంచింది.. దాసరి శ్రీనివాస్..

జర్నలిజంలో సుదీర్ఘ కాలం పని చేసిన తనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని రీజినల్ మేనేజర్ దాసరి శ్రీనివాసరావు అన్నారు. గత 20 ఏళ్లుగా మీడియా రంగంతో పాటు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తాను మూడు ఉమ్మడి జిల్లాలకు మేనేజర్ అయినప్పటికీ తల్లాడ పైనే అపారమైన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. మీరు ఇచ్చిన స్ఫూర్తితో పత్రిక రంగంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా పనిచేస్తానని సందర్భంగా ఆయన అన్నారు.

# జాతరలో అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఈ శ్రీనివాసచారి



**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల సందర్భంగా జాతర కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం శనివారం ఖమ్మం జిల్లా విద్యుత్ సూపరెంట్ ఇంజనీర్ శ్రీనివాసచారి ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీనివాసచారిని పూలమాలలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు,బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మలపల్లి రమేష్,దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,గోన వేలాద్రి,దుగ్గినేని సత్యనారాయణ,దిరిశాల వెంకటయ్య,ఏఈలు,లైన్ మెన్ లు,విద్యుత్ సబార్డినేట్స్,సంబంధిత ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

### కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకురావడం జరిగిందని అన్నారు. అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్ట్రుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఈనెల 14 వరకే రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు స్వీకరణ

### కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి



**కూసుమంచి, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం వారి ఆర్థిక అభ్యున్నతి కోసం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రం నందు ఈ నెల 14వ తేదీ వరకు స్వీకరించబ దున ఎన్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజల ఉద్యోగం లేక ఆర్థికంగావెనుకబాడుతనంతో కుటుంబ జీవనం సాగించడం కష్టమని భావించడం ప్రజా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ అందించే దిశగా నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే దరఖాస్తు ఫారం ను స్వయంగా పూర్తి చేసి ఆన్లైన్ చేసిన తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో నేరుగా లబ్ధిదారుడే వచ్చి అందించాలని కోరారు. అభ్యర్థులకు ఎంపిక విషయం గురించి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు అందలేదన్నారు. ఎంపిక ప్రక్రియ ఏ విధంగా ఉండబోతుందో విషయాన్ని త్వరలో ప్రభుత్వ గైడెన్స్ అనుసరించి వివరిస్తామని అన్నారు. మొత్తం మండలంలో ఏఏ వర్గాల వారు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో కేటగిరి వాడిగా విభజన చేస్తున్నామని తుది గడుపు పూర్తయ్యాక వివరాలు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.ఎంపిక ప్రక్రియ ఏ విధంగా ఉండబోతుందనే అంశాలు మాత్రం ఇప్పటివరకు అందలేదు అన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు

### రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** కోటి మొక్కల ప్రదాత.... పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## పద్మశ్రీ.వనజీవి రామయ్యకు కూసుమంచి ప్రెస్ క్లబ్ ఘన నివాళి

**కూసుమంచి, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య లేని లోటు తీర్చలేనిదని కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, కోశాధికారి గరిణి నాగేశ్వరరావు, మండల కమిటీ జర్నలిస్ట్ లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ యోధుడు, ప్రకృతికే ప్రాణం పోసిన వయోవృద్ధ వీరుడు, ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ వనజీవి రామయ్యకు మృతి పట్ల ద కూసుమంచి మండలం ప్రెస్ క్లబ్ కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్త%శీ% చేసింది. ఆయన మరణ వార్త తెలుసుకుని సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు ఒక ప్రకటనలో ప్రగాడ సానుభూతిని ప్రకటిస్తున్నామని కూసుమంచి జర్నలిస్టులు అన్నారు. గత కొంత కాలంగా పద్మశ్రీ వనజీవి రామయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం పరమపదించారని తెలిపారు. కోటి మొక్కలు నాటి, వన వృద్ధికి పాటుపడిన ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2017లో పద్మశ్రీతో సత్కరించిందని వారు గుర్తు చేశారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య మరణ వార్త ప్రకృతి ప్రేమికులను కలిచి వేసిందని, ప్రకృతికే జీవం పోసిన వ్యక్తి ప్రకృతినుంచి, మన అందరి నుంచి విడిపోయిన విషాదం కన్నీటినీ మిగిల్చిందని అన్నారు. సంతాపం ప్రకటించిన వారీలో కమిటీ బాధ్యులు రంజాన్ అలీ, కర్ణబాబు, గోవిందా రెడ్డి, వెంకట్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, ఇరుగు శ్రీను, జల్లెపల్లి వెంకటేశ్వర్లు, రామబ్రహ్మం, సతీష్, భార్గవ్, నాగార్జున, జనార్ధన్, వెంకటేష్, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.